VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ అక్టోబర్ 23 బుధవారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 97

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

## రోల్స్ రాయల్ రిజిస్ట్రేషన్ చేసిన రామ్‌చరణ్

# విద్యుత్ ఛార్జీల పెంపును తిరస్కరించండి



**హైదరాబాద్:** విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు అనుమతి ఇవ్వాలంటూ విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు దాఖలు చేసిన ప్రతిపాదనలను తిరస్కరించాలని భారాస డిమాండ్ చేసింది. సోమవారం రాష్ట్ర జెన్‌కో బహుళ వార్షిక టారిఫ్ ప్రతిపాదనలపై తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ) హైదరాబాద్‌లోని కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించింది. దీనికి పలు వర్గాల వారు హాజరై అభ్యంతరాలు, సూచనలు ఇచ్చారు. విచారణ ముగిసిన తరవాత మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, భారాస ఎమ్మెల్యేలు, ఇతర నేతలతో కలిసి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండలి కార్యాలయానికి వచ్చి ఈఆర్‌సీ ఛైర్మన్ శ్రీరంగారావుకు వినతిపత్రం అందజేశారు. అనేక వర్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తామంటూ చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలపై రూ.18,500 కోట్ల మేర వివిధ పేర్లతో ఛార్జీల భారాన్ని మోపేందుకు సిద్ధమైందని కేటీఆర్ ఆరోపించారు. ఈఆర్‌సీకి విద్యుత్ సంస్థలు సమర్పించిన 9 ప్రతిపాదనలను పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇళ్లకు వినియోగించే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు స్థిరఛార్జీని రూ.10 నుంచి రూ.50కి పెంచాలని డిస్కంలు కోరాయన్నారు. దీంతోపాటు పరిశ్రమల కరెంటు ఛార్జీలను ఒకే కేటగిరీ కిందకు తేవాలంటూ చేసిన ప్రతిపాదనలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని, ఇప్పటికే ప్రభుత్వ అసంబద్ధ విధానాలతో పారిశ్రామిక ప్రగతి మందగించి అనేక రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని పేర్కొన్నారు. 2022-23

సంవత్సరానికి ఖర్చులు బాగా పెరిగాయని ట్రూఅప్ పేరుతో రూ.830 కోట్ల అదనపు వసూలు కోసం జెన్‌కో ఇచ్చిన ప్రతిపాదనలను ఎలా అనుమతిస్తారని ఈఆర్‌సీని విద్యుత్ రంగ నిపుణులు వేణుగోపాలరావు, తెలంగాణ పరిశ్రమల ప్రతినిధులు ప్రశ్నించారు. 2024-29 కాలానికి జెన్‌కో ప్రతిపాదించిన 'బహుళ వార్షిక టారిఫ్' ప్రతిపాదనలు కూడా ఎక్కువగా ఉన్నాయని పలువురు తెలిపారు. డిస్కంల ప్రతిపాదనలపై ఈ నెల 23న హైదరాబాద్‌లో, 24న నిజామాబాద్‌లో ఈఆర్‌సీ విచారణ జరపనుంది.



2లో..

### బుల్‌డోజర్ కూల్చివేతలపై మరోమారు సుప్రీం ఆగ్రహం

అక్రమ నిర్మాణాలు అయితే అభ్యంతరం లేదని వ్యాఖ్య



2లో..

### బిజెపి ర్యాలీలో దుండగులు చేరారు

వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

ఎంపి ఈటెల రాజేందర్ హెచ్చరిక

## బుల్‌డోజర్లుకు అడ్డంగా నిలబడతా



**హైదరాబాద్:**ప్రజలను తప్పుదోవ పట్టించి ఇబ్బందులకు గురి చేయడమే బీఆర్ఎస్ పార్టీ నాయకుల పని అని బిజెపి నేత, మెదక్ ఎంపి రఘునందన్ రావు ఆరోపించారు. అంబర్‌పేట మూసీ పరివాహక ప్రాంతంలో బీజేపీ నేతలతో కలిసి ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను హైడ్రాకు మద్దతు చేశానని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. హైడ్రా మూసీ పరివాహక ప్రాంతం ఒకటేనా అనే విషయాన్ని ముందుగా బీఆర్ఎస్ నేతలు

చెప్పాలని కోరారు. మూసీ పరివాహక ప్రాంత బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది.. బుల్‌డోజర్‌కు తాము అడ్డంగా నిలబడతామని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో మూడు గంటలు కాదు ఆరు గంటలు ఉంటామని రఘునందన్ రావు తెలిపారు. గోల్నాక డివిజన్లోని మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు విశ్వాసం కల్పిస్తున్నాం.. ఎన్ని విభాగాల అధికారులు వచ్చి మార్కులు వేసిన మీకు అండగా నిలుస్తాం.. చివరి శ్వాస వరకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు పేద ప్రజలకు అండగా ఉంటారని రఘునందన్ పేర్కొన్నారు. రెండు రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను కలుస్తాం.. చివరి శ్వాస వరకు మీకు మేము అండగా ఉంటామని ఎంపీ రఘునందన్ చెప్పారు. రాజకీయాలపై మాట్లాడి బురదలు చల్లుకోవడం కాకుండా.. చాతనైతే పేద ప్రజలకు అండగా ఉందాం అని అన్నారు.

## కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా



2లో..

కేటీఆర్, హరీష్ రావు వక్రీకరిస్తున్నారు

మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

కెటిఆర్ ఇఆర్సి వద్దకు వెళ్లడం జోక్

ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

2లో..



# ఎన్ఐసికి ధరణి బాధ్యతలు

- ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత
- మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత
- పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు
- ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు
- ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్





హైదరాబాద్: ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్ఎస్ ప్రబుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్?లైన్?లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం.

ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూములు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం.

ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది.

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో పాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ

అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది.

## కుల రాజకీయాలకు ప్రాధాన్యం పెరిగింది

గెలవడంతో డబ్బులదే పెత్తనంగా మారింది

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య ఆవేదన

2లో..



## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

2లో..



# నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

**తిరువనంతపురం:** కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన రాహుల్ గాంధీ వయనాడ్ నియోజకవర్గాన్ని వదులుకోవడం అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గత వారంలో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలను ఈసీ ప్రకటించింది. ఆ వెంటనే వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీని తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. నవంబర్ 13న వయనాడ్ లోక్‌సభకు ఎన్నిక జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి. కాగా, వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి పోటీగా నవ్య హరిదాస్‌ను బీజేపీ పోటీలోకి దింపింది. బీజేపీలో డైనమిక్ నేతగా నవ్య హరిదాస్‌కు పేరుంది. వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీర్ అయిన ఆమె 2007 బీటెక్ పూర్తి చేశారు. కోజికోడ్ కార్పొరేషన్ కౌన్సిలర్‌గా, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా నవ్యహరిదాస్ సేవలందించారు.ఇదిలావుంటే మంగళవారం ఢిల్లీలోని తన నివాసం నుంచి రాహుల్ సోదరిత ప్రియాంకతో కలిసి వాయనాడ్ కు బయలుదేరారు. బుధవారం వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకాగాంధీ వాద్రా నామినేషన్ వేయనున్నారు. ఈ నేపథ్యంలో సోదరితో కలిసి రాహుల్‌గాంధీ వాయనాడ్‌కు బయలుదేరారు. రాత్రికి అక్కడే బస చేసి రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాను రాజీనామా చేసినా తాను ఇక్కడి ప్రజలకు దూరం కాబోనని, ఇక్కడి నుంచి తన సోదరిని బరిలో దించుతామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ హైకమాండ్ ప్రియాంకాగాంధీని వాయనాడ్ లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించింది. ఇదిలావుంటే ప్రియాంక నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ సిఎం రేవంత రెడ్డి మంగళవారం సాయంత్రం కేరళకు బయలుదేరారు. బుధవారం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి ఆయన బుధవారం హైదరాబాద్ చేరుకుంటారు.

## బుల్‌డోజర్లుకు అడ్డంగా నిలబడతా

**హైదరాబాద్:**ప్రజలను తప్పుదోవ పట్టించి ఇబ్బందులకు గురి చేయడమే బీఆర్ఎస్ పార్టీ నాయకుల పని అని బిజెపి నేత, మెదక్ ఎంపి రఘునందన్ రావు ఆరోపించారు. అంబర్‌పేట మూసీ పరివాహక ప్రాంతంలో బీజేపీ నేతలతో కలిసి ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను హైడ్రాకు మద్దతు చేశానని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. హైడ్రా మూసీ పరివాహక ప్రాంతం ఒకటేనా అనే విషయాన్ని ముందుగా బీఆర్ఎస్ నేతలు

చెప్పాలని కోరారు. మూసీ పరివాహక ప్రాంత బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది.. బుల్‌డోజర్‌కు తాము అడ్డంగా నిలబడతామని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో మూడు గంటలు కాదు ఆరు గంటలు ఉంటామని రఘునందన్ రావు తెలిపారు. గోల్నాక డివిజన్లోని మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు విశ్వాసం కల్పిస్తున్నాం.. ఎన్ని విభాగాల అధికారులు వచ్చి మార్కులు వేసిన మీకు అండగా నిలుస్తాం.. చివరి శ్వాస వరకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు పేద ప్రజలకు అండగా ఉంటారని రఘునందన్ పేర్కొన్నారు. రెండు రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను కలుస్తాం.. చివరి శ్వాస వరకు మీకు మేము అండగా ఉంటామని ఎంపీ రఘునందన్ చెప్పారు. రాజకీయాలపై మాట్లాడి బురదలు చల్లుకోవడం కాకుండా.. చాతనైతే పేద ప్రజలకు అండగా ఉందాం అని అన్నారు.

## కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా

**హైదరాబాద్:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి కేటీఆర్ చిన్న పిల్లల్లా మాట్లాడుతున్నారని... కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా అని ప్రశ్నించారు. సీఎం ఏం చేసినా దాన్ని చెడుగా కేటీఆర్, హరీష్ రావు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా కన్ఫ్యూజ్ క్రియేట్ చేస్తోందన్నారు. కేటీఆర్ బాయిలర్ కోడి. మేము నాటు కోడి. కేటీఆర్‌ను కేసీఆర్ నాజూగ్గా పెంచారు. అయ్య పేరుతో రేవంత్ రెడ్డి సీఎం కాలేదు. ధక్కాముక్కీలు తిని రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. కేటీఆర్ రాజకీయం నేర్చుకోవాలంటే రేవంత్ రెడ్డి దగ్గరకి పోయి క్లాస్‌లు తీసుకోవాలని అంటూ హితవుపలికారు. దామగుండం 360 మీటర్ల ఎత్తు ఉండి.. అక్కడ నుంచి సిగ్నల్స్ పంపడానికి ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో పాటు అనేక సానుకూలతలు ఉండటంతో అక్కడ రాడార్ ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎత్తు ఉంది కాబట్టి మనం సేఫ్ అన్నారు. బీఆర్ఎస్ దండుపాళ్యం గ్యాంగ్‌లా తయారయ్యిందని విరుచుకుపడ్డారు. కేటీఆర్ నంబర్ వన్ బేవకూఫ్ అంటూ విమర్శించారు. ఈ దేశంలో రాష్ట్రపతి ఢిల్లీ తరువాత వచ్చి నివసించేది హైదరాబాద్ అన్నారు. దేశ రక్షణ కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సీఎం ఇంప్లిమెంట్ చేశారన్నారు. దామగుండంలో రాడార్‌కు జీవో ఇచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఒక్క సీటు రాకున్నా.. అసెంబ్లీలో ఓడించినా బుద్ధి రాలేదంటూ మండిపడ్డారు. కేంద్ర మంత్రులు సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఎంత నిధులు తెచ్చారని ప్రశ్నించారు.

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

హైదరాబాద్: పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.
. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో త్వరలోనే వారి బండారం బయటపడుతుందని అన్నారు. అప్పుడు వారి రాజకీయ జీవితం క్లోజ్ అనినారు.

## బుల్‌డోజర్ కూల్చివేతలపై మరోమారు సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ: ఉత్తర్ ప్రదేశ్ బహ్రైచ్ జిల్లాలో ఇటీవల దుర్గా నిమజ్జనం సమయంలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లలో 22 ఏళ్ల యువకుడు రామ్ గోపాల్ మిశ్రాను వేరే వర్గం వ్యక్తులు కాల్చి చంపారు. ఈ ఘటనలో పోలీసులు మహ్మద్ ఫహీన్, మహ్మద్ సర్ఫరాజ్, అబ్దుల్ హమీద్, మహ్మద్ తలీమ్ అలియాస్ సబ్లూ మరియు మహ్మద్ అఫ్జల్‌ని అరెస్ట్ చేశారు. నేపాల్ పారిపోతున్న సమయంలో మహ్మద్ తలీమ్, మహ్మద్ సర్ఫరాజ్‌లను పోలీసులు ఎన్‌కౌంటర్ చేసి పట్టుకున్నారు. అయితే, ఈ కేసు తర్వాత ఉత్తర్ ప్రదేశ్ సర్కార్ నిందితుల ఇళ్లపై బుల్డోజర్ యాక్షన్‌కి దిగింది. నిందితుల కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్లను కూల్చివేస్తున్నట్లుగా నోటీసులు ఇచ్చింది. అయితే, తాజాగా సుప్రీంకోర్టు కూల్చివేత నోటీసులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారించింది. ప్రభుత్వానికి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది. వారు మా ఆర్డర్‌ను ఉల్లంఘించే రిస్క్ తీసుకోవాలనుకుంటే, అది వారి ఇష్టం‘ అని జస్టిస్ గవాయ్ అన్నారు. అయితే, నిర్మాణాలు చట్టవిరుద్ధమైతే తాము జోక్యం చేసుకోబోమని ‘బుల్డోజర్ జస్టిస్‘కేసులో తమ ఉత్తర్వులు పేర్కొన్నట్లు కోర్టు తెలిపింది. బుధవారం జరిగే తదుపరి విచారణకు ముందు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్ ప్రదేశ్ సర్కార్‌ని కోరింది. పిటిషనర్ల తరుపున సీనియర్ న్యాయవాది సియు సింగ్ వాదించారు. అక్టోబర్ 13న హింసాకాండ జరిగిన తర్వాత స్థానిక అధికారులు కూల్చివేత నోటీసులు ఇచ్చి మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని కోరారు. అంతకుముందు, అలహాబాద్ హైకోర్టు కూల్చివేత నోటీసులకు రిప్లై దాఖలు చేయడానికి గడువును 15 రోజులకు పొడిగించింది, ప్రతిస్పందనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించింది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోబోమని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ కోర్టుకు హామీ ఇచ్చారు.

## బిజెపి ర్యాలీలో దుండగులు చేరారు

**హైదరాబాద్:** ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది.కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు.కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందని ఈటల అన్నారు. రాష్ట్రంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసం జరుగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ దాడుల వెనుక ఎవరున్నారో బయటపెట్టలేదని.. ఎవరు ఎందుకు దాడి చేశారో చెప్పలేదన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన వారు పక్కనే హోటల్‌లో ఉన్నావారని స్థానికులు చెబుతు న్నారన్నారు. హిందువులు జరిపిన ర్యాలీలో బయటవారు కావాలని చేసిన పనికి భక్తులను చితకబాదారని మండిపడ్డారు. ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని.. దీంతో తమపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సమాజంలో శాంతిని కాంక్షిస్తోందని .. ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం చేయడంలేదని స్పష్టం చేశారు.

# గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేయండి

**న్యూఢిల్లీ:** గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు ఇస్తామంటూ కర్ణిసేన బహిరంగంగా ప్రకటించింది. క్షత్రియ కర్ణిసేన జాతీయ అధ్యక్షులు రాజ్ షేకావత్ ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం రాజ్ షెకావత్‌కు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లారెన్స్ బిష్ణోయ్‌ని ఎన్‌కౌంటర్ చేసిన పోలీసుకు కోటి 11లక్షల 11వేల 11వందల 11 రూపాయిల రివార్డ్ ఇస్తామని తెలిపారు. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి హత్యకు సూత్రధారుడు, పాత్రధారుడు లారెన్స్ బిష్ణోయ్ అంటూ రాజ్ షేకావత్ వీడియోలో పేర్కొన్నారు. అదే సమయంలో దేశ ప్రజలకు భయం లేని భారతదేశం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు భయం లేకుండా జీవించాలంటే లారెన్స్ బిష్ణోయ్ వంటి వ్యక్తులు ఉండకూడదని తెలిపారు. ప్రజలను భయపెట్టే వ్యక్తులతో దేశానికి ఎప్పుడూ ప్రమాదమేనన్నారు. బిష్ణోయ్ గ్యాంగ్ అరాచకాలు వెలుగులోకి రావడంతో ప్రస్తుతం కర్ణిసేన లారెన్స్ బిష్ణోయ్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతు న్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపుతోంది. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి గత ఏడాది డిసెంబర్5న జైపూర్‌లో హత్యకు గురయ్యారు. ఆయన హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన గోల్డీ బ్రార్ బాధ్యత వహించాడు. ఈమేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గోగమేడిని రెండు మూడు సార్లు హెచ్చరించినా వినలేదని.. దీంతో కాల్చి చంపినట్లు గోల్డీ బ్రార్ సోషల్ మీడియాలో వెల్లడించాడు. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే పోలీసులకు కోటి రూపాయిల రివార్డు అందిస్తామంటూ కర్ణి సేనకు చెందిన రాజ్ షెకావత్ మాట్లాడారు. పలు కేసుల్లో దోషిగా ఉన్న లారెన్స్ బిష్ణోయ్ ప్రస్తుతం గుజరాత్‌లోని సబర్మతి జైలులో ఉన్నాడు. జైలు నుంచి పలు హత్యలకు బిష్ణోయ్ ఎ÷–లాన్ చేసినట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఈ ఏడాది అక్టోబర్ 12న ఎన్సీపీ నాయకుడు బాబా సిద్ధిఖీని హత్య చేశారు. హీరో సల్మాన్ ఖాన్‌ను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ చాలాసార్లు బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఎన్నో హత్యలకు కారకుడైన లారెన్స్ బిష్ణోయ్ ఎన్‌కౌంటర్ విషయాన్ని కర్ణిసేన తెరపైకి తీసుకువచ్చింది.లారెన్స్ బిష్ణోయ్ 1993లో పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా ధత్తరన్‌వాలిలో పుట్టాడు. ఇతడి తండ్రి హరియాణా పోలీస్ కానిస్టేబుల్. కృష్ణ జింకలను అమితంగా ఆరాధించే బిష్ణోయ్ వర్గానికి చెందిన లారెన్స్ చండీగఢ్‌లోని


పంజాబ్ యూనివర్సిటీలో చదివే సమయంలో విద్యార్థి నాయకుడు. ఇదే క్రమంలో గోల్డీ బ్రార్ పరిచయమై నేర సామ్రాజ్యంలోకి అడుగుపెట్టాడు. కాలేజీ గ్యాంగ్ వార్‌లో

తన స్నేహితురాలిని సజీవ దహనం చేయడం.. లారెన్స్‌లో తీవ్ర కసిని పెంచింది. రాజస్థాన్‌లో కృష్ణ జింకలను చంపిన కేసులో నిందితుడైన సల్మాన్‌ఖాన్‌ను హత్య చేసేందుకు ప్రణాళిక వేయడం ద్వారా లారెన్స్ వార్తల్లోకెక్కాడు. ఇతడి గ్యాంగ్ కార్యకలాపాలు పంజాబ్, ఢిల్లీ, హరియాణా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లకు విస్తరించాయి.

**ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు కర్ణిసేన బహిరంగ ప్రకటన.... సోషల్ మీడియాలో వైరల్**


## రోల్స్ రాయల్ రిజిస్ట్రేషన్ చేసిన రామ్‌చరణ్

### స్వయంగా ఆర్టీఏ కార్యాలయానికి చెర్రీ
### చెర్రీతో ఫోటోలు దిగిన స్టాఫ్, ప్రజలు




హైదరాబాద్: ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసులో హీరో రామ్‌చరణ్ సందడి చేశారు. తాను ఇటీవల కొనుగోలు చేసిన రోల్స్ రాయ్స్ కారు రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ ఆఫీస్‌కు రామ్‌చరణ్ వచ్చారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసు స్టాఫ్, అక్కడికి వచ్చిన వారు ఆయనతో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. రోల్స్ రాయిస్ కంపెనీకి చెందిన ఈ కారు ధర ఏకంగా ఏడున్నర కోట్లు. ఇక ఆన్ రోడ్ ధర ఇంకా ఎక్కువ. రోల్స్ రాయిస్ స్పెక్ట్రా గా పిలువబడే ఈ కారు ఇండియాలో రెండవ కారు అని తెలుస్తోంది. రామ్ చరణ్ కారుకు ఆయన కోరుకున్న విధంగా టీజీ 09 సీ 2727 అనే నెంబర్‌ను అధికారులు కేటాయించారు. ఆ మధ్య చరణ్, ఉపాసన ముంబైలో జరుగుతున్న అనంత్ అంబానీ పెళ్లి వేడుకలకు వెళ్ళడానికి ఎయిర్ పోర్ట్ లో ఈ రోల్స్ రాయిస్ కారులో వెళ్లగా అక్కడ వీడియోలు వైరల్ గా మారాయి. రోల్స్ రాయిస్ కారు చరణ్ స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ రాగా ఉపాసన కూడా ఈ కారులో కూతురు క్లీంకారాతో కలిసి వచ్చింది. నిజానికి రోల్స్ రాయిస్ కంపెనీ ఈ కారుని జనవరిలో రిలీజ్ చేయగా అప్పుడే చరణ్ బుక్ చేయించగా అది జూలై నెలలో మధ్యనే డెలివరీ అయింది. ఇది దేశంలో రెండవ కారు కాగా హైదరాబాద్ లో ఈ కార్ ఫస్ట్ కస్టమర్ రామ్ చరణ్ కావడం గమనార్హం.

## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట




న్యూఢిల్లీ: ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. ‘చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది‘ అని ఆర్థిక మంత్రి అన్నారు. యూన్గి÷డ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ఎ÷–లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

## కుల రాజకీయాలకు ప్రాధాన్యం పెరిగింది



విశాఖపట్టణం మాజీ రాజ్యసభ సభ్యుడు యలమంచిలి శివాజీని ఆయన స్వగృహంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పరామర్శించారు. ఆంధ్ర ఉద్యమంలో ప్రజా ఉద్యమంలో యలమంచిలి శివాజీతో కలిసి పని చేశానని ఆయన తెలిపారు. సిద్ధాంతపర రాజకీయలు చేయకుండా కుల రాజకీయాలకు ప్రాముఖ్యత ఇస్తున్నారని.. రాజకీయాలకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని వెంకయ్యనాయుడు అన్నారు. శాసనసభకి రూ. 30 కోట్లు ఖర్చు చేస్తున్నారని.. తాను రాజకీయాల్లో ఉన్నపుడు ప్రజలే డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని ఆయన వెల్లడించారు. తనకు 500 రూపాయలు ఇచ్చి ఎన్నికల ఖర్చుకు వినియోగించండి అని ప్రజలే డబ్బులు ఇచ్చే వాళ్లని వెంకయ్య తెలిపారు. సిద్ధాంతపర రాజకీయాలు ఇప్పుడు ఉన్న సమాజంలో కరువు అయ్యాయన్నారు.నేటి యువత సిద్ధాంతపర రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. శాసనసభలో జరిగే విషయాలపై గ్రామాల్లో చర్చలు జరగడం లేదన్నారు. సోషల్ మీడియాలో కొంత మంచి కొంత చెడు జరుగుతుందని.. సమాచారాన్ని ఆయుధంగా వాడడం లేదన్నారు. ప్రసార సాధనాలకు, పత్రికలకు స్వేచ్ఛ నిజాయితీ ఉండాలని అన్నారు.
అందుకే నేటి యువతకు అవగాహన చేయడానికే విద్యార్థులతో కాలేజీలకు వెళ్లి మాట్లాడుతున్నానని తెలిపారు. విలువలతో కూడిన రాజకీయాలు, శాసనసభలో మాట్లాడే భాషలో మార్పు రావాలన్నారు. బూతులు తిట్టే రాజకీయ నాయకులకు బూత్‌లోనే సమాధానం చెప్పాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.



## చంద్రబాబుది ఎప్పుడూ ముందు చూపే


మొదటిసారి డ్రోన్ సమ్మిట్ ఢిల్లీ బయట జరుగుతోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. నేను మంత్రిని అయ్యాక చాలా మంది ముఖ్యమంత్రులు ఎయిర్‌పోర్టులు, హెలిపోర్టుల గురించి అడిగారు. అయితే ఏపీ ముఖ్యమంత్రి మాత్రం ఎయిర్‌పోర్టులతో పాటు కనెక్టివిటీ, డ్రోన్‌ల ప్రాధాన్యం గురించి మాట్లాడారని తెలిపారు. అయితే చంద్రబాబు మాత్రం అందుకు భిన్నమని అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. అందుకు డ్రోన్ సమ్మిట్ ఏర్పాటే నిదర్శనమని అన్నారు. ఇంత మంచి వాతావరణంలో డ్రోన్ సమ్మిట్ కోసం ఏర్పాటు చేయడం పట్ల ఏపీ ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ భవిష్యత్తును విజన్ చేసి విజన్ 2020 గురించి ఆలోచించారని.. 1996 నాడే ఆయన 2020 గురించి ఆలోచించారని తెలిపారు. వచ్చే ఎన్నికల గురించి చంద్రబాబు ఆలోచించరని.. భవిష్యత్తును ఊహిస్తారని చెప్పారు. అందుకే హైదరాబాద్ అన్ని రంగంగాల్లో నేడు అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. 1996లో చంద్రబాబు హైదరాబాద్ గురించి ఎలా మాట్లాడారో అలాగే ఇప్పుడు అదే జీల్‌తో డ్రోన్ గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో క్యాబినెట్ మినిస్ట్రీలో ఒక యువకుడికి అవకాశం ఇవ్వాలని భావించి.. తనకు కేంద్రమంత్రి పదవి ఇచ్చారని చెప్పుకొచ్చారు. డ్రోన్ నెట్‌వర్క్‌లో ఎంతో పొటన్షియల్ ఉందని ఆయన గుర్తించారన్నారు. విజయవాడలో వరదల సమయంలో డ్రోన్‌లను సహాయ కార్యక్రమాలకు, ఫుడ్ సప్లైకి వాడారన్నారు. డ్రోన్ ద్వారా ఆహారం, పాలు, మందులు అందించారని తెలిపారు. డ్రోన్‌లను ఇలా వాడడాన్ని ప్రధాని మోడీ కూడా చూసి ఆనందించారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇండియాను ప్రపంచంలోనే గొప్ప పొజిషన్‌లో నిలిపారని కొనియాడారు. ఇండియాను చూసి నేర్చుకోవాలని వివిధ దేశాల నాయకులు అనుకుంటున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా సివిల్ ఏవియేషన్‌లో ఎన్నో అద్భుతాలు జరిగాయన్నారు. డ్రోన్‌లో వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానం వచ్చిందన్నారు. ఇలాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీకి తేవాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తారన్నారు. ఈ డ్రోన్ సెక్టర్‌లో ఇక్కడి వారు ముందుకు రావాలని.. నిర్మాణాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అందుకే డ్రోన్ రూల్స్ 2021ను చాలా సరళతరం చేశామని వెల్లడించారు. దీనికి అదనంగా డ్రోన్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తున్నామని.. డ్రోన్ ఇండస్ట్రీపై మరింత రీసెర్చి జరగాలనేది తమ అభిమతమన్నారు. 26,500 డ్రోన్‌లు రిజిస్టర్ అయి ఉంటే ప్రధాని దాన్ని లక్షకు చేర్చాలని చెప్పారన్నారు. డ్రోన్ దీదీ ప్రోగ్రాం ద్వారా దేశంలో మహిళలకు ఉపాధి కూడా కలుగుతోందన్నారు. ఏపీ ఇప్పుడు డ్రోన్ పాలసీని రూపొందిస్తోందని.. అందరితో మాట్లాడి దాన్ని రూపొందించడంతో ఇదే బెస్ట్ పాలసీ అవుతుందని స్పష్టం చేశారు. 6000 మంది కంటే ఎక్కువ మంది ఈ ఈవెంట్‌లో పాల్గొనాలని ఉత్సాహం చూపారన్నారు.

# టియు అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి.

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, అక్టోబర్ 22:**

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆచార్య. టి. యాదగిరిరావు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పుష్పగుచ్చమిచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందని, అందుకే అత్యంత పారదర్శకంగా విద్యా రంగంలో విశేషమైన అనుభవం ఉన్న ఆచార్యులను మాత్రమే యూనివర్సిటీలకు ఉపకులపతులుగా నియామకం చేపట్టామని అన్నారు. త్వరలోనే యూనివర్సిటీల్లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీ సీ ఆచార్య యాదగిరిరావుని ఉద్దేశించి విద్యా రంగంలో అత్యంత అనుభవంనూ తెలంగాణ విశ్వవిద్యాలయ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో రాష్ట్రంలో మోడల్ విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దడం కొరకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన



విద్యారంగ అభివృద్ధికి పాటుపడాలని విశ్వవిద్యాలయంలో మౌలిక వసతుల ఏర్పాటుకు సరియైన ప్రణాళికలతో వస్తే రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, మాజీ మంత్రి పి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.



# అర్బన్ అభివృద్దే లక్ష్యం.

## - ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్త.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 22:**

నగరంలోని 22, 23 డివిజన్ లలో సీసీ రోడ్, బీటీ రోడ్ నిర్మాణ పనులకు అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇచ్చే శ్రద్ధ, జిల్లా అభివృద్ధి పై లేదని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆ పార్టీ నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తుంది తప్ప నియోజకవర్గం సమస్యలు గాలికి వదిలేసారని విమర్శించారు. అర్బన్ నియోజకవర్గం అభివృద్దే తన లక్ష్యంగా పని చేస్తానని, అవసరమైతే ప్రజల పక్షాన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక 24 వ డివిజన్ కార్పొరేటర్ ఇప్పకాయల సుమిత్ర, కిషోర్, 34 వ డివిజన్ కార్పొరేటర్ బూరుగుపల్లి కల్పన, మల్లేష్, 37 వ డివిజన్ కార్పొరేటర్ ఉమారాణి, ముత్యాలు, 39 వ డివిజన్ కార్పొరేటర్ నీచంగ్ లత, కృష్ణ, డివిజన్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత పాలనపై ఉద్యమిస్తాం.

**అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ.**

**అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూంలు వెంటనే ఇవ్వాలని డిమాండ్.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 22**



కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న, మోసపూరిత పాలనపై ఉద్యమిస్తాం అని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త హెచ్చరించారు. నగరంలో డబుల్ బెడ్ రూంలు మరమ్మత్తులు చేసి అర్హులైన పేదలకు వెంటనే ఇవ్వాలని డిమాండ్. మంగళవారం నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దన్ పాల్ మాట్లాడారు. గత బిఆర్ఎస్ పది ఏళ్ల కాలంలో అబద్ధపు మాటలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. అందువల్ల 100 రోజుల్లో ఆరు గ్యారంటీ లు అమలు చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. కానీ 10 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామిని సంపూర్ణంగా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రజలను మోసగించిందని అన్నారు. ప్రజలను వంచించడంలో గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే కోవకు చెందినవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని 10 ఏళ్ళు తెలంగాణ ప్రజలని మోసం చేసి, ఒక్క ఇల్లు కూడా పేదోనికి ఇవ్వ లేదని అన్నారు. అర్బన్ నియోజకవర్గంలో కట్టిన ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని అన్నారు. దసరా వరకు పేదలకు డబుల్ బెడ్ రూం లు ఇస్తామని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రులు చెప్తున్న మాటలు నీటి మూటలుగా మిగిలాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న ఇందిరమ్మ ఇండ్లు దేవుడెరుగు కనీసం కట్టిన ఇళ్ళైనా బాగు చేసి అర్హులైన వారికి ఇవ్వాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. లేని పక్షంలో అర్హులైన పేదలతో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. పొంగులేటి మాటలు పాల మీద పొంగులాగే ఉన్నాయని ఏద్దేవా చేసారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరుగకున్న , ప్రభుత్వం మాత్రం గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తుందని విమర్శించారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేసి, కాంగ్రెస్ హామీ ప్రకారం కౌలు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రైతాంగం ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, నాయకులు నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్.

## - జిల్లా మహాసభలలో నూతన కమిటీ ఎన్నిక.



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 22:**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కామారెడ్డి జిల్లా మహాసభలు జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగాయి. ఈ మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్ ను ఎన్నుకోగ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఏస్.వెంకట్ గౌడ్, మోతీరాం, కొత్త నరసింహులు ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా రవీందర్, సురేష్ గొండా, ముదాం అరుణ్, రేణుక, ఖలీల్, అజయ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి చంద్ర శేఖర్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని, వాటికి వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# బిఎల్ టియూలో పలువురు టేకేదార్లు చేరిక.

**వేగుచుక్క న్యూస్, దోమకొండ, అక్టోబర్ 22**

దేశాయి సెంటర్ లో పనిచేస్తున్న పలువురు సీఐటీయూ అనుబంధ యూనియన్ బీడీ టేకేదార్ లు మంగళవారం బిఎల్ టియూలో చేరారు. బిఎల్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్. సిద్దిరాములు, రాష్ట్ర నాయకులు యం. ఆంజనేయులు, సమక్షంలో 10మంది టేకేదార్లు చేరారు.



# అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క "కొమురం భీమ్"

## - సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, అక్టోబర్ 22:**

ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక స్వయంపాలన, అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క కొమురం భీమ్ అని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అన్నారు. అడవి బిడ్డల హక్కుల కోసం పిడికిలెత్తిన వీరుడు, నిజాం గుండెల్లో భయం పుట్టించిన సాయుధ విప్లవకారుడైన కొమురం భీమ్ 123వ జయంతి మంగళవారం సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన గిరిజనోద్యమ నాయకుడు గోండు తెగకు చెందిన కొమరం చిన్నూ- సోంబాయి దంపతులకు ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో 1901లో కొమురం భీమ్ జన్మించాడని అన్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందే 'జల్ జంగల్ జమీన్' నినాదంతో పోరు తలపెట్టి, పోరాట పంథానే సరైన మార్గమని, తన జాతి ప్రజలను విముక్తి చేస్తుందని అక్షరాల నమ్మిన కొమురం భీమ్ పోరాట స్ఫూర్తి తెలంగాణకే కాదు యావత్



ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. నాటి నిజాం నిరంకుశ పాలనలో రజాకార్ల ఆగడాలను అవలీలగా ఎదుర్కొంటూ, ఆదివాసీలకు స్వయం పాలన నినాదంతో 'జోడేఘాట్ తిరుగుబాటు' ఉద్యమం మహోజ్వల చరిత్రగా నిలిచిందన్నారు. వాస్తవ పరిస్థితుల ఆధారంగా అట్టడుగు వర్గాల చరిత్ర, జీవన విధానం, సంస్కృతి, ఆచారాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గోండు గిరిజనుల ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలను ఆవిష్కరిస్తూ అడవి బిడ్డల హక్కులైన 'జల్, జంగల్, జమీన్ హమారా' నినాదం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురంభీం పోరాట గాధను 'కొమరం భీం చిత్రంగా ప్రభుత్వమే 1990లో తెరకెక్కించి అది 1991లో నంది అవార్డును సొంతం చేసుకోవడం కొమురంభీం జీవితం, పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు.



## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 22:**

జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని జాతీయ రహదారులు నేం.44, 161 ల పై జరుగుతున్న ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టేక్రియాల్, పొదుర్తి, భిక్నూర్ గ్రామాల వద్ద ప్రమాదాల సూచికలు ఏర్పాటుచేయాలని, స్టిక్కర్లు అంటించాలని తెలిపారు. అదేవిధంగా జంక్షన్ ల వద్ద లైటింగ్ ఏర్పాటుచేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అనధికారికంగా వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేస్తే ఫైన్ విధించాలని సూచించారు. మండల స్థాయిల్లో పాఠశాల విద్యార్థులతో రోడ్డు భద్రత లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలు నివేదికలు సమర్పించాలని తెలిపారు. అవసరమైన బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో సూచికలను ఏర్పాటు చేయాలని పాఠశాలలు, కళాశాలల ప్రాంతాల్లో జీబ్రా సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను అన్ని శాఖల సహకారంతో అరికట్టాలని, బ్లడ్ బ్యాంకులో అవసరమైన రక్తం అందుబాటులో ఉంచాలని, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. గుర్తించిన స్టాప్ లో ఆర్టీసీ బస్సులను నిలిపే విధంగా చూడాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, రోడ్లు భవనాలు శాఖ ఈఈ రఘు శంకర్, డిఎస్పీ నాగేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ఆర్టీవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జాతీయ రహదారుల అధికారులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఈఎన్టీ విభాగం విద్యార్థికి గోల్డ్ మెడల్.

## - జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.ప్రతిమారాజ్ అభినందన.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 22**

ప్రభుత్వ వైద్య కళాశాల ఈఎన్టీ విభాగం విద్యార్థిని ఎన్.లావణ్య గోల్డ్ మెడల్ సాధించింది. కేఎన్ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ నిర్వహించిన ఈఎన్టీ సబ్జెక్టులో ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం విద్యార్థిని లావణ్య రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచింది. ఈనెల 20న హైదరాబాద్‌లో జరిగిన సౌత్ జోన్ ఏఓఐ (ఈఎన్టీ) సదస్సులో బంగారు పతకం అందుకుంది. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.ప్రతిమారాజ్ విద్యార్థినికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డా.హరీష్ స్వామి, ఇన్‌చార్జి విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డా.కాత్యాయిని, తదితరులు పాల్గొన్నారు.







# పొట్టేల్ ప్రమోషన్లలో అనన్య నాగళ్ల

## ఓ మంచి చిత్రం ..ఆదరించడని వినతి

అనన్య నాగళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'పొట్టేల్' అక్టోబర్ 25న విడుదల కానున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. కమిట్‌మెంట్‌ను ఎదుర్కొన్నారా?అన్న సామాజిక మాధ్యమాల వేదికగానూ తీవ్ర చర్చకు దారి తీసింది. తాజాగా ఈ అంశంపై అనన్య మాట్లాడారు. ఇంత డైరెక్ట్‌గా వేదికపై ఉన్న నటిని సున్నితమైన అంశంపై ఎలా ప్రశ్నించారని ఇంటికి వెళ్లాక కూడా ఆలోచించాను. అప్పుడు నాకు ఒక్కటే అనిపించింది. 'సంస్కారం అనేది ఉంటే ఇలాంటి ప్రశ్నలు
వేయరు కదా' అనుకున్నా. నటిగా గుర్తింపు తెచ్చుకోవాలనేది నా కల. 5 సంవత్సరాల నుంచి దీని కోసం నేను ఇంట్లో ఫైట్ చేస్తున్నా. 'ఇండస్ట్రీలోకి వెళ్లి కుటుంబం పరువు తీసేసింది' అని కొందరు ఆలోచిస్తుంటారు. కానీ, 'పొట్టేల్' చూసిన తర్వాత మా ఇంట్లో వాళ్లందరూ గర్వంగా ఫీలవుతారనుకున్నా. 'ఇంత గొప్ప సినిమాలో మా అమ్మాయి నటించింద'ని మా అమ్మ అందరితో చెబుతారని చాలా ఆనందించాను. అలాంటప్పుడు ఈ ప్రశ్న వేసి ఆనందం లేకుండా చేశారు. ఇప్పుడు నేను సక్సెస్ అయినా.. కమిట్‌మెంట్‌కు అంగీకరించాను కాబట్టి సక్సెస్ అయ్యానని అందరూ అనుకుంటారు. ఇప్పుడు మళ్లీ బంధువులందరూ ఇదే విషయం మా అమ్మను అడుగుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృదయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్ని గౌరవించండని పేర్కొన్నారు.

# 31న వస్తున్న కిరణ్ అబ్బవరం క... మూవీ



కిరణ్ అబ్బవరం కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ క . సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్నారు. 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం అక్టోబర్ 31న దీపావళి కానుకగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్ లాంచ్ చేయనున్నారు మేకర్స్. మిస్టరీ, థ్రిల్లింగ్, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో క ప్రపంచంలో మిమ్మల్ని ముంచెత్తడానికి అంతా సిద్ధంగా ఉంది.. అంటూ ట్రైలర్‌ను అక్టోబర్ 24న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. డార్క్ షేడ్స్‌లో ఎండిన చెట్ల మధ్యలో అనుమానాస్పద ఆకారం.. దానిపై గొడ్డలి లాంటి ఆయుధం నీడ కనిపిస్తున్న విజువల్స్ ట్రైలర్‌తోపాటు సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. టైం ట్రావెల్ స్టోరీ చుట్టూ తిరిగే క చిత్రం నుంచి విడుదలైన రషెస్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణెళిశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యా?మ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




# స్టైలిష్ రాజాసాబ్

ప్రభాస్ కొత్త తరహా కథలో నటిస్తుండడం ఓ విశేషమైతే... ఇందులో ఆయన కొత్త స్టైల్‌తో సందడి చేయనుండడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని 'రాజాసాబ్' బృందం చెబుతోంది.ప్రభాస్ కొత్త తరహా కథలో నటిస్తుండడం ఓ విశేషమైతే... ఇందులో ఆయన కొత్త స్టైల్‌తో సందడి చేయనుండడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని 'రాజాసాబ్' బృందం చెబుతోంది. ప్రభాస్ కథానాయకుడిగా, మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'రాజాసాబ్'. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి.విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ నెల 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాకి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్‌ని ప్రకటించనున్నట్టు సినీ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. ప్రభాస్ తన కెరీర్‌లో చేస్తున్న తొలి రొమాంటిక్ హారర్ చిత్రమిదే. ఆయన లుక్ ఇందులో చాలా కొత్తగా ఉంటుందని, అంచనాలకి తగ్గట్టుగానే ఓ మైలురాయిగా నిలిచిపోయే చిత్రమిదని నిర్మాణ వర్గాలు తెలిపాయి. భారీ హంగులతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: కార్తీక్ పళని, కూర్పు: కోటగిరి వెంకటేశ్వరరావు, ప్రొడక్షన్
డిజైన్: రాజీవన్.

# ఆయన గురించి అందరికీ గొప్పగా చెప్పిన ప్రభాస్

టాలీవుడ్‌లోని హీరోలు అందరూ ఏమాత్రం తీరిక లేకుండా వరుసగా సినిమాల మీద సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నారు. మరీ ముఖ్యంగా ఒక హీరో మాత్రం ఏకధాటిగా పాన్ ఇండియా చిత్రాలనే లైన్‌లో పెడుతున్నాడు. అతడే రెబెల్ స్టార్ ప్రభాస్. సినిమాల పరంగా ఏమాత్రం వెనక్కి తగ్గని అతడు.. ఇండియన్ సూపర్ స్టార్‌గా చలామణి అవుతున్నాడు.ఒకదాని తర్వాత ఒకటి అంటూ ఫుల్లుగా సినిమాలను చేసుకుంటూ వెళ్తున్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. ఖాళీ సమయంలో మాత్రం పర్సనల్ ట్రిప్పులతో ఎంజాయ్ చేస్తుంటాడు. కానీ, తాజాగా అతడు ఓ స్పెషల్ షోలో పాల్గొన్నాడు. లెజెండరీ లిరిక్ రైటర్ సిరివెన్నెల సీతారామశాస్త్రి జ్ఞాపకాలతో సాగే ఈ కార్యక్రమానికి 'నా ఉచ్ఛ్వాసం కవనం' అనే పేరు పెట్టారు. ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ దీన్ని ప్రసారం చేస్తోంది.దిగ్గజ గేయ రచయిత అయిన సిరివెన్నెల సీతారామశాస్త్రి జ్ఞాపకాలతో సాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెబెల్ స్టార్ ప్రభాస్.. ఆయనతో తనకు ఉన్న ప్రత్యేకమైన అనుబంధం గురించి చెప్పుకొచ్చాడు. ముఖ్యంగా సిరివెన్నెలను మొదటిసారి 'వర్షం' సినిమా షూటింగ్ సమయంలో కలిశానని రెబల్ స్టార్ వెల్లడించాడు. నిర్మాత ఎమ్మెస్ రాజు చెప్పడంతో సిరివెన్నెలతో కలిసి మ్యూజిక్ సిట్టింగ్‌లో పాల్గొన్నానని తెలిపాడు.ప్రభాస్ ఆ తర్వాత మాట్లాడుతూ.. 'సిరివెన్నెల సీతారామశాస్త్రిని మొదటిసారి కలిసినప్పుడు ఆయన మెల్లగా కరగని అంటూ మెలోడీ సాంగ్ పాడుతుంటే విని నా ఫ్యూజులు ఎగిరిపోయాయి. ఆ తర్వాత ఈ వర్షం సాక్షిగా అని ఆయన అంటే.. నేను మాత్రం దీనికంటే ఐ లవ్ యూ శైలజ అనే బాగుంది కదా అని అనుకున్నాను' అని పేర్కొన్నాడు. తద్వారా సిరివెన్నెల వంటి లెజెండ్‌తోనే తాను చాలా క్లోజ్ గా మాట్లాడినట్లు చెప్పాడు.ఇదే షోలో ప్రభాస్ 'అసలు సిరివెన్నెల గారు రొమాన్స్‌ను ఎంతో బ్యూటిఫుల్‌గా రాసేవాళ్లు. ఆ లిరిక్స్ ఎప్పటికీ గుర్తుండాలి అంటే అందులోని అందం, రాసిన వాళ్ల మీద ఆధారపడి ఉంటుంది. నేను చాలా మందిని పిలిచి శాస్త్రి గారు చూడండి ఎలా రాశారో అని చెప్పేవాడిని. ఒక్కోసారి నేను ఎక్కువగా చెప్తుంటే అబ్బా మొదలెట్టేశాడురా అనేవాళ్లు' అని తన బంధాన్ని పంచుకున్నాడు.సిరివెన్నెల సీతారామశాస్త్రితో తనకు ఉన్న అనుబంధం గురించి వెల్లడిస్తూ ప్రభాస్ చేసిన ఈ షోకు సంబంధించిన వీడియో తాజాగా వచ్చింది. దీనికి భారీ స్థాయిలో రెస్పాన్స్ లభిస్తోంది. దీంతో ఈ ప్రోమో చాలా తక్కువ సమయంలోనే ఫుల్ వైరల్‌గా మారిపోయింది.



# లక్కీ భాస్కర్‌గా వస్తున్న దుల్కర్ సల్మాన్

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీభాస్కర్'. అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దుల్కర్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన అనారోగ్యం వల్ల 'లక్కీభాస్కర్' షూట్‌లో జాప్యమైందన్నారు. సినిమాల మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకోవడం నాకు నచ్చదు. ఈ ఏడాది మరో రెండు సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల వల్ల ఒక సినిమా క్యాన్సిల్ అయింది. మరొకటి చివరి నిమిషంలో వర్కవుట్ కాలేదు. నా అనారోగ్యం కారణంగా 'లక్కీభాస్కర్' షూటింగ్ కూడా ఆలస్యమైంది. ఈ టీమ్ అంతా నాకు ఎంతో సపోర్ట్ చేసింది. దర్శకనిర్మాతల దగ్గర నుంచి




లైట్‌మెన్ వరకు అందరూ నన్ను జాగ్రత్తగా చూసుకున్నారు. 'షూటింగ్ ఆపేద్దాం.. ఇంటికి వెళ్లండి' అని చెప్పేవారు. కానీ, అంత పెద్ద భారీ సెట్ వేసి చిత్రీకరణ చేస్తున్నప్పుడు నా కోసం అది ఆగిపోకూడదు కదా.. అందుకే ఎంత నొప్పిగా ఉన్నా షూటింగ్‌లో పాల్గొన్నా' అని దుల్కర్ చెప్పారు. ఈ విషయంపై వెంకీ అట్లూరి మాట్లాడుతూ.. 'సాధారణంగా నటీనటులు 10 గంటలు పని చేయగలరు. కానీ, దుల్కర్ ఒక్కోరోజు 15 గంటల దాకా వర్క్ చేశారు. ఆయన బాధ చూసి మేము ఇబ్బంది పెడుతున్నామేమో అనిపించింది. షూటింగ్ కంటే ఆరోగ్యం ముఖ్యమని ఎన్నోసార్లు చెప్పాం. అయినా వినలేదు. సినిమాపై దుల్కర్‌కు ఉన్న అంకితభావం అలాంటిది. మేమంతా ఒకే కుటుంబంలా ఉంటాం' అని వివరించారు. 'లక్కీభాస్కర్' విషయానికొస్తే.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో డ్రామా థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. దుల్కర్ టైటిల్ రోల్‌లో కనిపించనుండగా.. మీనాక్షి చౌదరి , అయేషా ఖాన్ కీలకపాత్రల్లో నటించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ఈ చిత్రం విడుదల కానుంది. దీని గురించి నిర్మాత మాట్లాడుతూ.. బ్యాంకింగ్ నేపథ్యంలో కుటుంబ భావోద్వేగాలతో నడిచే ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందన్నారు.
ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.

# కఠిన పరిస్థితులకు సిద్ధంగా ఉండాలి.









**ఇన్ చార్జి సీపీ సింధు శర్మ.**

**ఘనంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం.**

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 22:

పోలీసుశాఖ సిబ్బంది కఠిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, క్రమశిక్షణ, శాంతి యుత వాతావరణం స్పోర్ట్స్ తో సాధ్యమని ఇన్ చార్జి సీపీ సింధు శర్మ అన్నారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకంపేట్ శివారులో గల పోలీసులు శిక్షణ కేంద్రంలో స్టయిఫండరీ క్యాడెట్ ట్రెయినీ కానిస్టేబుళ్లకు శిక్షణలో భాగంగా మంగళవారం స్పోర్ట్స్ మీట్ ను ఇన్ చార్జి సీపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం పతాకాన్ని ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. సీటీసీ ప్రిన్సిపాల్ అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్) బి.కోటేశ్వర రావు, అదనపు డీసీపీ ( లా అండ్ ఆర్డర్) జి బస్వారెడ్డి, ఎస్. శ్రీనివాస్ రావ్, ఏఆర్ ఏసీపీ నాగయ్య, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సి.ఐ శివరాం, ఆర్ఐ శ్రీపాల్, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు, ఆర్ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన ఏదీ?



1987లో ఇండియన్ లీగల్ అథారిటీస్ యాక్ట్ అమలులోకి వచ్చిన రోజు జ్ఞాపకార్థం, ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన భారతదేశం అంతటా జాతీయ న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటారు. 1995లో భారతదేశంలో తొలిసారిగా జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ వేడుక దినోత్సవాన్ని ప్రారంభించింది. సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడింది. చట్టపరమైన అవగాహనను వ్యాప్తి చేయడం, నేర బాధితులకు పరిహారం అందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం దీని ఇతర లక్ష్యాలు. ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం విధానాల ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడంపై కూడా దృష్టి సారిస్తుంది. సమాజంలో ప్రతి వ్యక్తి వినియోగదారుడే. ప్రతిరోజు ఎన్నో వస్తువులు కొంటాం, సేవలు పొందుతుంటాం. మనం పొందేవన్ని మేలుచేసేవిగా వుండాలి. మేలుచేసేవి పొందడం ప్రతి ఒక్కరి హక్కు. అందుకుగాను ప్రభుత్వం వినియోగదారులకు రక్షణను కల్పిస్తుంది. వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు.

జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల రక్షణ మండళ్ళు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సలహా సంఘాలు. వినియోగదారుల సంరక్షణ కేంద్రాలు తదితర వేదికలు వినియోగ దారునికి విన్నవించు కోవడానికి అందుబాటులో ఉన్నాయి. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు... అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు.. వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ-జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి.

జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు.

# జగమెరిగిన దౌత్యవేత్త కెఆర్

పాత్రికేయునిగా, అధ్యాపకునిగా, ఉద్యోగిగా, విదేశాల్లో భారత విదేశాంగ శాఖ ప్రతినిధిగా, భారత రాయబారిగా, అత్యుత్తమ దౌత్య వేత్తగా, విదేశాంగశాఖ సెక్రటరీగా, వైస్ ఛాన్సలర్ గా, మూడుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా, కే. అర్. నారాయణ్ అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయాలు. కొచెరిల్ రామన్ నారాయణన్ (కె.ఆర్.నారాయణన్) (1921 ఫిబ్రవరి 4 - 2005 నవంబరు 9) పెరుమథనం, ఉఝువూర్ గ్రామంలో పేద దళిత కుటుంబంలో కొచెరిల్ రామన్ వైద్యర్, పున్నత్తురవీట్టిల్ పాపియమ్మ దంపతులకు జన్మించారు. ఆయన భారతదేశ 10వ రాష్ట్రపతి. నారాయణన్ సెయింట్ జాన్స్ హైస్కూలు కూతట్టుకుళంలో అనంతరం సెయింట్ మేరీ హైస్కూలు, కురవిలంగడ్ లో చదివి మెట్రిక్యులేషన్ (1936-37) పూర్తిచేసారు. ఇంటర్మీడియట్ విద్యను కొట్టయంలోని సి.ఎం.ఎస్ కళాశాలలో (1938-40) పూర్తిచేసారు. నారాయణన్ బి.ఎ (ఆనర్స్), ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఎ డిగ్రీలను ట్రావెన్స్‌కోర్ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం కేరళ విశ్వ విద్యాలయం) నుండి పూర్తిచేసారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ శ్రేణిలో (ట్రావెన్స్‌కోర్ లో డిగ్రీలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడైన మొదటి దళిత విద్యార్థి) ఉత్తీర్ణుడయ్యారు. ఆయన కుటుంబం తీవ్రమైన యిబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఢిల్లీ వెళ్ళి ది హిందూ, ది టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలలో పాత్రికేయుడిగా (1944-45) పని చేసారు. ఎం.మున్షీ ప్రచురిస్తున్న సోషల్ వెల్ఫేర్ వారపత్రికకు లండన్ విలేకరిగా వ్యవహరించారు.

పాత్రికేయుడిగా కొంతకాలం పనిచేసిన తర్వాత, ఉపకార వేతనం సహాయంతో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేసారు. నెహ్రూ ప్రభుత్వంలో భారత విదేశాంగ శాఖలో ఉద్యోగిగా నారాయణన్ తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. నారాయణన్ ప్రతిభను గుర్తించిన జవహర్ లాల్ నెహ్రూ ఆయనను రంగూన్ లోని భారత విదేశాంగ శాఖలో భారతదేశ ప్రతినిధిగా నియమించారు. ఆయన జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్, థాయ్‌లాండ్, టర్కీ, చైనా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు దేశాలలో భారత రాయబారిగా పనిచేసారు. అమెరికాలో భారత రాయబారిగా 1980 నుండి 1984 వరకూ నాలుగేళ్ళు పనిచేసారు. ఆయనను దేశంలో అత్యుత్తమ దౌత్యవేత్తగా నెహ్రూ పేర్కొన్నారు. 1949లో భారత విదేశాంగ సర్వీసులో (ఐ.ఎఫ్.ఎస్) నెహ్రూ అభ్యర్థన మేరకు చేరారు. దౌత్యవేత్తగా రంగూన్, టోక్యో, కెనడా , హనోయ్ లలో పనిచేసారు. థాయ్‌లాండ్ (1967-69), టర్కీ (1973-75), చైనా(1976-78) ల భారత అంబాసిడర్ గా ఉన్నారు. 1954 లో ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ లో బోధించారు. అతను జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్(1970-72) పొందారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సెక్రటరీగా(1976) ఉన్నాడు. 1978 లో పదవీ విరమణ చేసిన తరువాత అతను న్యూఢిల్లీ లోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయానికి వైస్-ఛాన్సలర్ గా 1979 జనవరి 3 నుండి 1980 అక్టోబరు 14 వరకు పనిచేసారు. ఈ అనుభవం తన ప్రజా జీవితానికి పునాదిగా ఆయన అభివర్ణించారు. తరువాత పదవీ విరమణ నుండి తిరిగి వచ్చి ఇందిరా గాంధీ ప్రభుత్వ కాలంలో 1980 నుండి 84 వరకు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో భారత అంబాసిడర్ గా తన సేవలనందించారు. ఇందిరా గాంధీ అభ్యర్థన మేరకు రాజకీయాలలోనికి ప్రవేశించారు. 1984, 1989, 1991 లలో వరుసగా మూడు సార్లు పాలక్కాడ్ (కేరళ) లోని ఒట్ట పాళం నియోజకగర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొంది లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజీవ్ గాంధీ కేబినెట్ లో రాష్ట్ర వ్యవహారాల మంత్రిగా ఉన్నారు. 1985 లో ప్లానింగ్ , 1985-86 మధ్య విదేశీ వ్యవహారాలు, 1986-89 మధ్య సైన్సు అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ పదవులను స్వీకరించారు.

1992 ఆగస్టు 21 న నారాయణన్ భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డారు. అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నారాయణన్ పేరును మొదటి సారిగా జనతాదళ్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, పూర్వపు భారతదేశ ప్రధానమంత్రి వి.పి.సింగ్ ప్రతిపాదించారు. జనతాదళ్ , పార్లమెంటులోని వామపక్ష పార్టీలు ఉమ్మడిగా అతనిని అభ్యర్థిగా ప్రకటించాయి. ఇది తరువాత పి.వి. నరసింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి మద్దతు పొందింది. ఇది ఆయన ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమమైంది. కె.ఆర్. నారాయణన్ 1997 జూలై 17 న భారత రాష్ట్రపతిగా ఎన్నుకయ్యారు. రాష్ట్రపతి ఎన్నికలలో అతనికి 95% ఎలక్టోరల్ కాలేజి ఓట్లు వచ్చాయి. కేంద్రంలో మైనారిటీ ప్రభుత్వం ఉన్న సమయంలో జరిగిన ఏకైక అద్యక్షుని ఎన్నిక ఇది. ఆయనకు టి. ఎన్. శేషన్ ఏకైక ప్రత్యర్థి అభ్యర్థి. శివసేన తప్ప మిగతా ప్రధాన రాజకీయ పక్షాలన్నీ నారాయణన్‌కు ఈ అధ్యక్ష ఎన్నికలలో మద్దతు నిచ్చాయి. 1998 సార్వత్రిక ఎన్నికలలో నారాయణన్ రాష్ట్రపతి భవన్ సముదాయం లోని ఒక పాఠశాలలో నిర్వహింప బడుతున్న పోలింగు బూత్‌లో సామాన్య ఓటర్లతో కలసి వరుసలో నిలబడి ఓటు వేసి పదవిలో ఉండి ఓటు వేసిన మొదటి రాష్ట్రపతిగా గుర్తింప బడ్డారు.అధ్యక్షునిగా నారాయణన్ తన వివేచనా శక్తులను ఉపయోగించి అతను తీసుకున్న వివిధ నిర్ణయాలు, ఆలోచనను దేశానికి వివరించే ముఖ్యమైన ఆచరణను ప్రవేశపెట్టారు. ఇది అధ్యక్షుడి పనితీరులో పారదర్శకతకు దారితీసింది.నారాయణన్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో వివిధ రాజకీయ పార్టీలలో ఎవరికీ సభలో విశ్వాసం పొందవలసిన స్థితి లేదని వారితో సంప్రదింపుల ద్వారా నిర్ణయించు కున్న తరువాత లోక్ సభను రెండు సార్లు రద్దు చేయ బడింది. అధ్యక్షుడుగా నారాయణన్ ఒక రాష్ట్రంలో రాజ్యాంగంలోని 356 అధికరణ క్రింద రాష్ట్రపతి పాలనను విధించేందుకు కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసును పునఃపరిశీలించమని రెండు సార్లు కోరారు. గుజ్రాల్ ప్రభుత్వం (1997 అక్టోబరు 22) ఉత్తర ప్రదేశ్ లోని కళ్యాణ్‌సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు, వాయ్‌పేయి ప్రభుత్వం (1998 సెప్టెంబరు 25) న బీహార్ లోని రబ్రీదేవి ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు.